అమీన్ పీర్ దర్గాను దర్శించుకున్న ముస్లిం ఐక్యవేదిక స్టీరింగ్ కమిటీ సభ్యులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన అమీన్ పీర్ (పెద్ద దర్గా) ను ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు దర్శించుకున్నారు. ముందుగా పెద్ద దర్గాలో ప్రార్ధన చేసి దర్గా విశిష్టతలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సయ్యద్ సలావుద్దీన్, జియావుల్ రెహమాన్ మాట్లాడుతూ రాష్ట్ర పర్యటనలో భాగంగా కడపలో ముస్లిం ఐక్యవేదిక స్టీరింగ్ కమిటీ సమావేశం నిర్మించామని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఐక్యవేదిక ఆధ్వర్యంలో చేపట్టనున్న కార్యక్రమాలు అనుసరించాల్సిన వ్యవహారా లపై చర్చించినట్టు పేర్కొన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వివిధ రాజకీయ పార్టీలపై ఒత్తిడి పెంచి ముస్లింల అత్యధిక శాతం సీట్లు వచ్చేలా రాజ్యాధికారం దిశగా హక్కుల కోసం పోరాటాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. రానున్న కాలంలో ముస్లింల హక్కుల కోసం పోరాటాలను ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాఫర్ పులి , సయ్యద్ ఖలీల్, నూర్, సలావుద్దీన్(గుంటూరు), కలాం, జాబిద్ తదితరులు ముస్లిం ఐక్య వేదిక రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

1నుంచి రాజశ్యామల హోమం

విశాలాంధ్ర-పులివెందుల: వచ్చే నెల ఒకటో తేదీ నుంచి స్థానిక టీడీపీ కార్యాలయంలో రాజశ్యామల హెూమం నిర్వహిస్తామని ఆ పార్టీ నాయకులు తెలిపారు. టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, పులివెందుల అసెంబ్లీ ఇన్‌చార్జి మారెడ్డి రవీంద్ర నాథరెడ్డి, ఆయన సతీమణి లతారెడ్డిలు దసరా ఉత్సవాలల్లో పాల్గొన్నారు. అలాగే దసరా ఉత్సవాల చివరిరోజున టీడీపీ అధిష్టానం ఇచ్చిన పిలుపుమేరకు మారెడ్డి ఆధ్వర్యంలో జగనాసుర వధ కార్యక్రమాన్ని నిర్వహించారు. బిటెక్ రవి మాట్లాడు తూ అరాచక, విధ్వంసక పాలన సాగిస్తున్న సైకో ముఖ్యమంత్రి జగన పీడ పోవాలని జగనాసుర వధ కార్యక్రమాన్ని నిర్వహించారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా ఎన్ని పోరాటాలు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామ న్నారు. నవంబరు ఒకటో తేదీన నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలతో కలిసి రాజశ్యామల హెూమం నిర్వహిస్తామని తెలిపారు.

జగనాసుర దహనం పేరిట నిరసన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పార్టీ పిలుపు మేరకు జగనాసుర దహనం పేరిట పార్టీ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి సారథ్యంలో స్థానిక పార్టీ కార్యాలయం వద్ద వినూత్న నిరసన తెలియజేశారు. సైకో పోవాలి అంటూ వ్రాసిన పత్రాలను వీరు దహనం చేశారు. బాబు పక్షాన నిలుద్దాం అంటూ పిలుపునిచ్చారు. బాబు బయటకు రావా లి - రాష్ట్రం అభివృద్ధి చెందాలి - పేదల బతుకులు బాగుపడాలి అని తెలుగు తమ్ముళ్లు నినాదాలు చేశారు. సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ స్లోగన్స్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, మండల పర్యవేక్షకులు చదిపిరాళ్ల జయరామిరెడ్డితో పాటు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా బహుజన బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ ఐదవ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-పీలేరు: పీలేరులో బహుజన బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ ఐదవ వార్షికోత్సవం మరియు విజయ దశమి వేడుకలనూ జిల్లా అధ్యక్షులు ఏ బలరాం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కోర్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ యస్.యం.డి. రఫీ అన్సారీ పాల్గొని కార్మికులకు మొమెంటులు మరియు ప్రభుత్వ భవన నిర్మాణ కార్మికుల గుర్తింపు కార్డులనుఅందజేశారు. ఈకార్యక్రమంలో మహబూబ్బాషా, షఫీ, సయ్యద్అలీ, బాలాజీ, ఎన్టీఆర్షఫీన్, రామయ్య, అస్లం, గోపి, సుబ్రహ్మణ్యం, శివాజీ,రమణయ్య,షణ్ముగం,మమత, నాని తదితరులు పాల్గొన్నారు.

షిరిడి సాయి సేవలో చింతల

విశాలాంధ్ర-పీలేరు: విజయ దశమి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక షిరిడి సాయిబాబా ఆలయంలో విశేష పూజలు పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఆలయం లో విగ్రహానికి పూల అలంకరణ నిర్వహించడం ఆకట్టుకుంది . పూజా కార్యక్ర మాల్లో పీలేరు శాసన సభ్యులు చింతల రామచంద్రారెడ్డి పాల్గొని స్వామి విగ్రహానికి స్వయంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు చింతల శివానందరెడ్డి సీనియర్ నాయకులు చింతల ఆనందరెడ్డి ,స్థానిక ఉపసర్పంచ్ బిడ్డలకేశవరెడ్డి, మండల వైసీపీకన్వీనర్నీళ్లభాస్కర్ ,తదితరులతోపాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా చౌడేశ్వరి దేవికి పూజలు

విశాలాంధ్ర- రామాపురం : చరణ్ నవరాత్రిలో భాగంగా సోమవారం 9వ రోజు మండలముని శుద్ధ మల్ల పంచాయతీ ఓబుల్ రెడ్డి గారి పల్లి. ఎర్రమ రెడ్డి గారి పల్లి. చౌడేశ్వరి దేవికి. బెంగళూరు చెందిన వేద పండితులచే ప్రత్యేక పూజలు పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం రాత్రికి చౌడేశ్వరి దేవి ఊరేగింపుగా భజ భజంత్రీల మధ్య పురవీధుల్లో తెప్పి మంగళవారం అందరూ ప్రసాదాలు అందుకున్నారు.నీలకంఠ రావు పేట సమీపంలో ఉన్న శ్రీ దర్బా సాయి నగర్ లో కొలువైన శ్రీ సద్గురు దర్గా మాతాజి నీలకంఠరావుపేట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో బెంగళూరుకు చెందిన వేద పండితులచే ఉదయం నుండి మహా గణపతి పూజలు. గంగపూజ .నవగ్రహాల పూజ. కలశస్థాపన .అభిషేక పూజలు. జపాలు. హెూమాలు .తీర్థ ప్రసాదాలు .మహా మంగళహారతి భక్తులకు అందించారు. రాత్రికి శ్రీ చక్ర పూజ కుంకుమార్చనలు చేశారు. పలు ప్రాంతాల నుండి దర్బార్ సాయి భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో కిరణ్. రాములు. వెంకటరమణ. గంగయ్య. శివయ్య. సంజీవ్. వెంకటేష్. తదితరులు పాల్గొన్నారు.

రచయిత బొమ్మిశెట్టికి పుస్తకాల అందచేత...!

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరుకు చెందిన రచయిత, హిస్టోరియన్ బొమ్మి శెట్టి రమేష్ కు కడప రాయలపంతుల పల్లె లోని సీనియర్ రచయిత , మాజీ ఏమ్మెల్సి షేక్ హుస్సేన్ (సత్యాగ్ని) స్వగృహంలో తను రాసిన దివార్, యోగివేమన విశ్వ విద్యాలయం పాలక మండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి మల్లి కార్జునీయం అభినందన సంచిక పుస్తకాలను మంగళ వారం అందజేసారు.కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం సభ్యులు డాక్టర్ తవ్వా వెంకటయ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రజలు సహకరించాలి : ఎస్పీ

విశాలాంధ్ర -కడప : రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ వినూత్న సందేశాత్మక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తల్లిదండ్రుల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు వారికి పెద్ద ఎత్తున కౌన్సిలింగ్ చేపట్టారు. తల్లిదండ్రులు నిబంధనలకు విరుద్ధంగా మైనర్ లయిన పిల్లలకు వాహనాలు ఇచ్చి వారి అందమైన భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టవద్దని, అజాగ్రత్త, నిర్లక్ష్యంతో పిల్లలకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో ఇటీవల నగరంలో జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ పర్యవేక్షణలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో పట్టుబడ్డ 1004 వాహనాలను భారీ ఎత్తున కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించి తల్లిదండ్రులకు అప్పగించి గట్టిగా వార్నింగ్ ఇచ్చారు. పట్టుబడ్డ వాహనాల్లో జిల్లా ఎస్.పి బుల్లెట్ వాహనంపై పర్యటిస్తూ స్వయంగా తనిఖీల్లో పాల్గొని 296 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ మాట్లాడుతూ మరోసారి పట్టుబడితే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేసి వాహనాలను కోర్టులో అప్పజెప్పి సీజ్ చేయడం జరుగుతుందని జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ హెచ్చరించారు. అజాగ్రత్త, నిర్లక్ష్యం వద్దని జిల్లా ఎస్.పి సూచించారు. తెలిసి తెలియని వయసులోని పిల్లలకు వాహనాలు ఇవ్వడం ద్వారా మీ పిల్లల ప్రాణాలతో పాటు రోడ్డుపై వెళ్లే అమాయకులైన ఎదుటి వారికి కూడా ప్రాణాపాయం జరుగుతుందని గుర్తుంచుకోవాలని ఎస్.పి తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పిల్లలు తల్లిదండ్రులపై ఒత్తిడి చేయకూడదని, తల్లిదండ్రుల పరిస్థితి అర్థం చేసుకునేందుకు ప్రయత్నించాలని సూచించారు. మంచి ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని, మిమ్మల్ని ప్రమాదాల నుండి కాపాడాలని, తద్వారా సమాజాన్ని కాపాడాలనే లక్ష్యంతో చేయడం జరిగిందన్నారు. ఇటీవల మోటార్ వాహనాల చట్టంలో చేసిన మార్పుల వల్ల భారీ జరిమానాలు విధించవచ్చని, కానీ తాము అలాంటి అవకాశం ఉన్నా పరివర్తన కోసం కేవలం కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామన్నారు. ఒక అన్నయ్య లా తాను మీ మేలుకోరి చెబుతున్న అంశాలను గుర్తుంచుకుని, మరోసారి తప్పు చేయకుండా ఉండాలని సూచించారు. ప్రస్తుతం పట్టుబడ్డ వాహనాల నెంబర్లు అన్ని నమోదు చేసుకున్నామని, మళ్ళీ పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కడప నగరంలోని అన్ని కూడళ్లలో, రింగ్ రోడ్ పై నిరంతరం నిఘా కొనసాగుతుందని జిల్లా ఎస్.పి తెలిపారు. ముందు ఇలాగే పట్టుబడితే కేసులు నమోదు చేసి జైలు కు పంపుతామని, ఒక సారి జైలు కు వెళితే ఉన్నత చదువులకు విదేశాలకు వెళ్లేందుకు పాస్ పోర్ట్ రాదని, ఉద్యోగాలు కూడా రావని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ రోడ్డు ప్రమాదాలు జరగడం బాధాకరమని ఎస్.పి గారు తెలిపారు. ఇంటికి త్వరగా చేరుకోవాలనే అతృతతో అతి వేగంగా, ర్యాష్ గా నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని జిల్లా ఎస్.పి గారు పేర్కొన్నారు. భవిష్యత్తులో పిల్లలు మేజర్లయిన తర్వాత తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు తమ వంతు సామాజిక బాధ్యతగా వాహనాలు కొనిచ్చినపుడు లైసెన్స్ తీసుకోవడంతో పాటు హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, వేగంగా వాహనాలు నడపడం ప్రమాదకరమని, నిబంధనలు అతిక్రమించవద్దని వారికి హితబోధ చేయాలని జిల్లా ఎస్.పి గారు సూచించారు. రేపటి పౌరుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడంలో తల్లిదండ్రులదే కీలకపాత్ర అనేది గుర్తుంచుకోవాలని జిల్లా ఎస్.పి గారు సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని జిల్లా ఎస్.పి గారు కోరారు. కుటుంబ పెద్ద రోడ్డు ప్రమాదాల బారిన పడి తీవ్రంగా గాయపడినా, ప్రాణాలు కోల్పోయినా ఆ కుటుంబం రోడ్డున పడుతుందని, వారు ఆర్థికంగా, సామాజికంగా ఎంతో నష్టపోతారన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ సామాజిక బాధ్యతగా ప్రజలు గుర్తించి తమ వంతు పాత్రను నిర్వర్తించాలని జిల్లా ఎస్.పి గారు సూచించారు. జిల్లా అదనపు ఎస్.పి (అడ్మిన్) తుషార్ డూడి ఐ.పి.ఎస్ మాట్లాడుతూ ప్రజలు పోలీస్ సేవలను గుర్తించలేని పరిస్థితిలో ఉంటారని, వాహన తనిఖీల్లో ఎవరైనా సిబ్బంది వాహనాన్ని ఆపినపుడు ఎదురు ప్రశ్నిస్తారని, కానీ వారిని ప్రమాదాల బారిన పడకుండా సురక్షితం చేయడమే పోలీసుల ఉద్దేశ్యమని తెలిపారు. మంచి కార్యక్రమాన్ని జిల్లా ఎస్.పి గారు నిర్వహించడాన్ని అందరూ స్వాగతిస్తున్నారని, ఇది శుభ పరిణామమన్నారు. మీరందరూ రోడ్ సేఫ్టీ అంబాసిడర్ లుగా మరి కొందరికి అవగాహన కల్పించి ప్రమాదాల నియంత్రణకు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఏ.ఆర్ అదనపు ఎస్.పి ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు మాట్లాడుతూ పండుగ సమయాల్లో అతి వేగంతో వెళ్తూ ప్రమాదాల బారిన పడి కుటుంబంలో విషాదాలను నింపవద్దని విజ్ఞప్తి చేశారు. హెల్మెట్ ధరించి సురక్షితంగా గమ్య స్థానం చేరుకోవాలన్నారు. కడప డి.ఎస్.పి ఎం.డి షరీఫ్ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోరుతూ జిల్లా ఎస్.పి శ్రీ సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ గారు ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. వెయ్యికి పైగా వాహనాలను స్వాధీనం చేసుకుని ఇప్పటికే కొన్నింటిని వాటి యజమానులకు అందచేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమం లో అదనపు ఎస్.పి (అడ్మిన్) తుషార్ డూడి ఐ.పి.ఎస్ గారు, ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు, కడప డి.ఎస్.పి ఎం.డి షరీఫ్, ఏ.ఆర్ డి.ఎస్పీ బి. రమణయ్య, నగరంలోని సి.ఐ లు, ఎస్.ఐలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలం ఎగువ పల్లెకు చెందిన గంగిరెడ్డి శివకోటిరెడ్డి (28) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బంధువుల కథనం మేరకు వివరలిలావున్నాయి. మృతుడి భార్య హరిత కథనం మేరకు వివరాలిలావున్నాయి. ఆదివారం రాత్రి ద్విచక్ర వాహనంపై ఎగువపల్లె నుంచి వ్యక్తిగత పని నిమిత్తం దిగువపల్లెకు వెళ్లాడు. అదే రోజు రాత్రి 10గంటల ప్రాంతంలో దిగువపల్లె నుంచి ఎగువపల్లెకు బైకుపై తిరుగుపయానయ్యాడు. ఎగువపల్లె సమీపంలోకి రాగానే రోడ్డుకు అడ్డంగా పంది రావడంతో పందిని ఢీకొట్టి కింతపడ్డాడు. దీంతోతలకు చెవికి రక్తగాయాలయ్యాయి. ఈ విషయం తమ గ్రామ నివాసి ప్రతాపరెడ్డి ద్వారా తెలుసుకున్న శివ కోటిరెడ్డి భార్య సంఘటనా స్థలానికి వెళ్ళింది. తీవ్ర గాయాలతో కొట్టుమిట్టాడుతున్న తన భర్తను కాపాడుకునేందుకు 108 వాహనం ద్వారా పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అయితే అప్పటికే తన భర్త శివకోటిరెడ్డి చనిపోయాడని వైద్యులు చెప్పడంతో ఆమె కన్నీరు మున్నీరైంది. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

విశాలాంధ్ర -మదనపల్లి : మదనపల్లి సమీపంలోని బసిలికొండ ఆంజనేయ స్వామి గుడి వద్ద బైకును ఇన్నోవా వాహనం ఢీకొని ఇద్దరు భవన కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. మంగళవారం రాత్రి జరిగిన ఘటనపై మదనపల్లి రూరల్ పోలీసులు బాధితుల కుటుంబీకులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని వలసపల్లి పంచాయతీ కాట్లాట పల్లెకు చెందిన భవన కార్మికులు భాను ప్రసాద్ అలియాస్ అప్పల (21), పసుపులేటి మురళి (20) భవన కార్మికులుగా పనిచేస్తున్నారు. మంగళవారం సెలవు కావడంతో కూలి డబ్బుల కోసం మదనపల్లికి బైకులో వచ్చారు. డబ్బు తీసుకుని తిరిగి స్వగ్రామానికి వెళుతుండగా మార్గమధ్యంలోని బసినికొండ మూడు రోడ్ల కూడలికి సమీపంలోని ఆంజనేయ స్వామి గుడి వద్ద ఇన్నోవా కారు వేగంగా వచ్చి భవన కార్మికుల ప్రయాణిస్తున్న బైకును ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరికీ నాలుగు కాళ్లు విరిగిపోయి తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితికి చేరుకున్నారు. జతగాతులను స్థానికులు 108 వాహనాలు సకాలంలో రాకపోవడంతో గత్యంతరం లేక ఆటోలలో స్థానిక జిల్లా ఆస్పత్రికి తీసుకువచ్చారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు వారికి మెరుగైన వైద్యం అందించి పరిస్థితి విషమంగా ఉండడంతో వెంటనే తిరుపతి రుయాకు వెళ్లాలని రెఫర్ చేశారు. కుటుంబీకులు వారిని తిరుపతికి ప్రైవేట్ అంబులెన్సులో తరలించారు. ఘటనపై మదనపల్లి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మిసెస్ సింగపూర్‌గా పులివెందుల వనిత విజయదుర్గ

విశాలాంధ్ర-పులివెందుల: అందం, ప్రతిభ మహిళల ఆత్మవిశ్వా సాన్ని ప్రోత్సహిం చడం లో ప్రసిద్ధి గాంచిన లూమియర్ అంతర్జాతీయ సంస్థ , సింగపూర్‌లో 21 అక్టోబర్ 2023 తేదీన నిర్వహించిన అందాల పోటీలలో కడప జిల్లా పులివెందు లకు చెందిన చిలకల విజయ దుర్గ " మిసెస్ ఆసియా ప్రపంచ సుందరి - 2023 " విజేతగా నిలిచారు. ఎంతో కన్నుల విందుగా జరిగిన ఈ కార్యక్రమంలో పోటీదారు లు అందరు కూడా అద్భుతమైన ప్రదర్శనలు, అసాధారణమైన తేజస్సు ప్రతిభతో ఆహుతులు అందరికి ఉత్సాహం నిండిన ఒక మరపురాని సాయంత్రాన్ని అందిం చారు . పోటాపోటీగా జరిగిన ఈ పోటీలలో విజేతను ఎంపిక చేయడంలో న్యాయ నిర్ణేతలు చాలా కష్టమైన సవాళ్లను ఎదుర్కొన్నామని తెలియచేసారు.ఈ పోటీలలో విజేత గా నిలిచిన విజయ తన సమర్థత, అద్భుతమైన ప్రదర్శనలు, అచంచలమైన సంకల్పంతో న్యాయనిర్ణేతలను, ప్రేక్షకులను ఆకర్షించారు. ఆమె చరిష్మా ప్రతిభ ఆమెను కిరీటానికి అర్హమైన గ్రహీతగా చేసిందని న్యాయనిర్ణేతలు, నిర్వాహకులు వెల్లడించారు. ప్రతిష్టాత్మకమైన కిరీటంతో పాటుగా, విజయ ఆసియా పసిఫిక్ క్వీన్ ఆఫ్ సబ్‌స్టాన్స్ - 2023 మిసెస్ సింగపూర్ - మిసెస్ కైండ్‌నెస్ వంటి ప్రతిష్టాత్మక టైటిల్స్ కూడా అందుకున్నారు. విజయ మాట్లాడుతూ, గత 15 సంవత్సరాలుగా సింగపూర్ లో నివసిస్తున్నానని, మొదటి ప్రయత్నంలోనే " మిసెస్ ఆసియా ప్రపంచ సుందరిగా " ఎంపిక కావడం చాలా గర్వంగా ఉందన్నారు. అలానే కుటుంబం, స్నేహితుల అపారమైన ప్రేమ, ప్రోత్సాహం మద్దతు లేకుండా ఇవన్నీ సాధ్యం కాదన్నారు. . ఈ ప్రయాణంలో ఎన్నో ఆటుపోట్లను , కష్టాలను ఎదుర్కొన్నానని, అవన్నీ అధిగమించి విజయం సాధించడం ఎంతో సంతోషిస్తున్నానని, అలానే సంఘంలో మహిళాభివృద్ధి కోసం సేవా కార్యక్రమాలతో సానుకూల ప్రభావం చూపడానికి ఈ అవకాశాన్ని ఉపయోగిస్తానని తెలిపారు. విజయ తల్లిదండ్రులు చిలకల వేణు గోపాల్ రెడ్డి, రమాదేవి అత్తమామలు సుంకర జగన్ మోహన్ రావు, అరుణ ఇంకా భర్త ప్రదీప్, కుమారుడు శ్రీహన్ మాట్లాడుతూ, విజయ సాధించిన విజయం తమకెంతో గర్వకారణంగా ఉందని తెలిపారు.

చెరువులో పడి ఇంటర్ విద్యార్థి మృతి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : తెనాలి చెందిన వసంత రెడ్డి పోరుమామిళ్ల చెరువులో పడి మృతి చెందాడు. ఈ అబ్బాయి ఇంటర్మీడియట్ చదువుతున్నట్లు తెలిసింది దసరా పండుగ సందర్భంగా స్నేహితులతో కలసి పోరుమామిళ్ల మండలం తిరువెంగళపురం గ్రామానికి వచ్చాడు. ఈరోజు మధ్యాహ్నం స్నేహితులతో కలసి పోరుమామిళ్ల చెరువులో ఈతకు వెళ్లి మృతి చెందినట్లు తెలిసింది మృతదేహాన్ని పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

వైభవంగా ముగిసిన శ్రీ విజయదుర్గాదేవి శరన్నవరాత్రులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : శ్రీశ్రీశ్రీ విజయదుర్గాదేవి దేవాలయంలో అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు ముగిశాయి. సోమవారం విజయదశమి, శ్రీ విజయదుర్గాదేవి ఆలయం అశేష భక్తుల జయజయ ధ్వనుల మధ్య కిక్కిరిసిపోయినది. అమ్మవారి అభిషేక కార్యక్రమం మొదలు రాత్రి 12 గంటల వరకు భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా చివరి రోజున అమ్మవారికి 108 మహా పవిత్ర కలశాలతో విశేష అభిషేకాలు నిర్వహించారు. అనంతరం యాగ మండపంలో మహా పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం విజయదుర్గాదేవి సమేత మల్లికార్జున స్వామి వారు శమీదర్శన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి 8 గంటలకు విజయదుర్గాదేవి గ్రామోత్సవానికి బయలుదేరారు. అశేష భక్తుల జయజయధ్వనుల మధ్య బాణాసంచా, తెనాలి బ్యాండు, విచిత్ర వేషధారణ, కేరళ వాయిద్యాలు నడుమ అమ్మవారి ఊరేగింపు కన్నుల విందుగా జరిగింది. ఈ కార్యక్రమాలకు జిల్లా కలెక్టర్ విజయ రామరాజు, జేసీ, మున్సిపల్ కమీషనర్ సాయి ప్రవీణ్‌చంద్, ఇతర అధికారులు శ్రీవిజయదుర్గాదేవి సేవలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

31న జాబ్ మేళా సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-పీలేరు: ఈనెల 31న జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి తెలిపారు.మంగళవారం స్థానిక డిగ్రీ కళాశాల లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాబ్ మేళాలో అర్హత కలిగిన వారిని గుర్తించి విషయాలు తెలియప రచాలని ఈ బాధ్యత వాలంటరీలు, గృహ సారధులు తీసుకోవాలని ఆయన అన్నారు.ప్రతి ఇంటికి తెలియపరచి అర్హత కలిగిన వారిని జాబ్ మేళాకు హాజరు అయ్యే విధంగా చూడాలన్నారు ప్రముఖ కంపెనీలు ఎంపిక చేసుకోవడం జరుగుతుందని అన్నారు.అర్హతను బట్టి ఉద్యోగాలు నిర్ణయిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్ ఇక్బాల్ అహ్మద్, వైసిపి పార్టీ సీనియర్ నాయకులు నల్లారి తిమ్మారెడ్డి, జమీర్ అలీ ఖాన్, కలికిరి ఎంపీపీ నూర్జహాన్, వాల్మీకిపురం జడ్పిటిసి నిర్మల, మాజీ జెడ్పిటిసి చింతల శివానందరెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ నీళ్ల భాస్కర్ ,సింగల్ విండో అధ్యక్షుడు శ్రీధర్ రాయల్, ఉప సర్పంచ్ బిడ్డల కేశవరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, వాలంటరీలు, గృహ సారధులు, వైసీపీ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జగనాసుర దహనం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : పోరు మామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యన మల సుధాకర్ ఆధ్వర్యంలో "జగనాసుర దహనం" సోమవారం రాత్రి పోరు మామిళ్ల పట్టణంలోని సర్పంచ్ సుధాకర్ నివాసావరణంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడిపి నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం అభిమానులు భారీగా పాల్గొన్నారు.

చమర్తి జగన్ రాజుకు అభినందనలు తెలిపిన పాత్రికేయులు

విశాలాంధ్ర - రాజంపేట: అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంట్ అధ్య క్షులుగా నూత నంగా ఎన్నికైన ప్రముఖ విద్యావేత్త చమర్తి జగన్మోహన్ రాజును మంగళ వారం తన క్యాంపు కార్యాలయంలో రాజంపేట కేంద్రంగా పనిచేస్తున్న ప్రింట్ మీడియా పాత్రికేయులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెం ట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ తనకు సహాయ సహకారాలు అందిస్తున్న పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, రాయల్, దుర్గయ్య పాల్గొన్నారు.

గ్రామదేవతలకు బోనాలు సమర్పణ



విశాలాంధ్ర-సుండుపల్లె: సుండుపల్లి మండలంలోని మాచిరెడ్డిగారి పల్లి గ్రామపంచాయతీ మిట్టపెడికిలో వెలసిన మారెమ్మ తల్లి కాళికాదేవి ఆలయంలో మంగళ వారం గ్రామస్తులు అమ్మవారికి బోనాలను సమర్పించారు. దసరా ఉత్సవాలలో భాగంగా తొమ్మిది రోజులు పాటు ఎంతో భక్తిశ్రద్ధలతో అభిషేకం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామాన్ని చల్లగా చూడు తల్లి అంటూ మంగళవారం బోనాలు సమర్పించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.

షీ సంస్థ ఆధ్వర్యంలో అమృత కలశ యాత్ర

విశాలాంధ్ర-పీలేరు:-నెహ్రూ యువ కేంద్ర వారి సూచనల మేరకు పీలేరు పంచా యతీ కార్యాలయం ఆవరణలో నా దేశం నా మట్టి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగిందని షీ సంస్థ నిర్వాహకులు డాక్టర్ పి వి ఎస్ లక్ష్మి మరియు న్యాయ సలహాదారులు డాక్టర్ రాయల సుధాకర్ రాయలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పీలేరు పంచాయతీ సర్పంచ్ జీనత్ షఫీ దంపతులు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది.సర్పంచ్ మాట్లాడుతూ దసరా శుభాకాంక్షలు తెలియజేయడమే కాకుండా ఇలాంటి కార్యక్రమాల్ని పీలేరులో నిర్వహిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది అని దేశభక్తిని చాటే ఎటువంటి కార్యక్రమాలు ఎన్నింటినైనా ప్రోత్సహిస్తామని తెలియజేశారు.పీలేరు ప్రజలు పంచాయితీ వర్కర్స్ అలాగే కలికిరి ఇండో టిబెటన్ బెటాలియన్ వై వీర రెడ్డి వారి సిబ్బంది కార్యక్రమంలో భాగంగా అందరితో కలిసి ర్యాలీ నిర్వహించడం జరిగినది.బిజెపి పీలేరు అధ్యక్షులు బిజెపి రమణ సీనియర్ అడ్వకేట్ చంద్రశేఖర్ రెడ్డి ఇతర బిజెపి సభ్యుల పాల్గొనగా అందరితో ప్రతిజ్ఞ చేయించిన అనంతరం పీలేరు పురవీధులలో ఊరేగింపు కొనసాగినది.నటరాజ కళామందిరం నుండి హరిత మరియు వారి విద్యార్థులు భరతమాత తెలుగు తల్లి వేషాలతో అందరినీ అలరించడం జరిగినది. దేశభక్తిని చాటే విధంగా మన దేశ జెండాలను ఎగురవేస్తూ భారత్ మాతాకీ జై అనే నినాదాలతో ఈ ర్యాలీ ని నిర్వహించడం జరిగినది.డాక్టర్ పి వి ఎస్ లక్ష్మి మాట్లాడుతూ నెహ్రూ యువ కేంద్రం వారు ఈ కార్యక్రమాన్ని షీ సంస్థకు అప్పగించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో పీలేరులో జరగాలని ఇప్పుడు సేకరించినటువంటి ఈ మట్టి కలశాలను 27 వ తారీఖున ఢిల్లీకి కూడా తీసుకు వెళ్లడం జరుగుతుందని అక్కడ భారతదేశం నలుమూలల నుంచి వచ్చినటువంటి మట్టితో స్తూపం ఏర్పాటు చేసి స్మృతి వనాన్ని నిర్మిస్తున్నట్లుగా తెలియజేశారు.ఇంతటి బృహత్తర కార్యక్రమంలో మా సంస్థ ప్రాతినిధ్య వహిస్తున్నందుకు ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.బిజెపి చంద్రశేఖర్ రెడ్డి, మరియు రమణ మాట్లాడుతూ మన ప్రధానమంత్రి నా మట్టి నా దేశం పేరుతో భారతీయుల ఆత్మగౌరవం పెంపొందే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం దేశము నలుమూలల జరుగుతుందని తెలియజేశారు. ఈనెల 27న విజయవాడకు వెళ్లడం జరుగుతుందని విజయవాడలో సీఎం ఢిల్లీకి వెళ్తున్న వారికి జండా ఊపి సాగనంపుతున్నారని తెలియజేశారు. 29వ తారీకు ఢిల్లీకి చేరుకుంటారని అన్నారు ఈ కార్యక్రమంలో మీసేవ నిర్వాహకులు జ్ఞానం గారి శ్రీధర్ పంచాయితీ కార్మికులు మేస్త్రి ప్రతాప్ షఫీ షామియానా, నిర్వాహకులు, వైసీపీ యువ నాయకులు జావేద్ తదితర పుర ప్రముఖులు పాల్గొన్నారు.

యాకూబ్ సాహెబ్ మసీదు స్మశాన వాటిక తొలగింపు అన్యాయం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప నగరంలోని యాకూబ్ సాహెబ్ మసీదు స్మశాన వాటిక స్థలాన్ని రోడ్డు విస్తరణ పేరుతో అక్రమంగా తొలగించడం అన్యాయమని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ డిపార్ట్మెంట్ ఉపాధ్యక్షుడు పఠాన మహమ్మద్ అలీ ఖాన్, కాంగ్రెస్ పార్టీ కడప నగర అధ్యక్షుడు వై. విష్ణు ప్రీతం రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ముస్లింలకు అత్యంత పవిత్రమైన యాకూబ్ సాహెబ్ మసీదు స్మశాన వాటికలో కొంత స్థలాన్ని కడప కార్పొరేషన్ అధికారులు చేపట్టిన తొలగింపు చర్యలు సబబు కాదని ఆరోపించారు. చట్టబద్ధంగా విధి విధానాల ప్రకారం భూ సేకరణకు అధికారులు ప్రయత్నించలేదన్నారు . కేవలం ఏకపక్షంగా మసీదు స్థలాన్ని, స్మశాన వాటికలోని అత్యంత విలువైన కొంత భాగాన్ని స్వాధీనపర్చుకోవడానికి చేపట్టిన చర్యలు అనధికారిక పరిధి కింద వస్తాయన్నారు. ముందుగా మసీదు కమిటీ తీర్మానం ద్వారా జిల్లా కలెక్టర్ సారధ్యంలో సంప్రదింపులు జరిగిన అనంతరం, రాష్ట్ర వకఫు బోర్డ్ కు సదరు తీర్మానం నివేదించి తదుపరి సమావేశ తీర్మానం తర్వాత మసీదు స్మశాన వాటికపై తగు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని వివరించారు. కానీ స్మశాన వాటికకు సంబంధించి అధికారులు, అధికార వైసీపీ ప్రభుత్వంలోని నేతల ఒత్తిళ్లకు తలొగ్గి మసీదు కమిటీ అంగీకారంతో ప్రమేయం లేకుండా 7.80 కోట్ల రూపాయల నష్టపరిహారాన్ని వకఫు బోర్డులో జమ చేసి చేతులు దులుపుకున్నారన్నారు. ఈ విషయం మసీదు కమిటీకి తెలియకపోగా , చివరి దశలో అధికారులు స్మశాన వాటికలో కొంత భాగాన్ని తొలగించడానికి సిద్ధం కావడం చట్టం విరుద్ధమన్నారు. ముస్లింల మత విశ్వాసాలు పరిగణలోకి తీసుకోకుండా, అక్కడ సమాధి అయిన వారి కుటుంబాల సున్నితత్వం, ఇస్లాం సంప్రదాయాలను కూడా కాలరాసే విధంగా అధికారులు రోడ్డు విస్తరణ చర్యలు చేపట్టడం దారుణం అన్నారు. ఈ వ్యవహారంపై మసీదు కమిటీ హైకోర్టులో కేసు దాఖలు చేసి పెండింగులో ఉన్నప్పటికీ అధికారులు రోడ్డు విస్తరణ పై చర్యలు తీసుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. రాజకీయ అఖిలపక్ష కమిటీ, మసీదు కమిటీ ప్రతినిధులు కార్పొరేషన్ అధికారులతో చర్చించినట్లు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ద్వారా నిర్వహించే మరో సమావేశంలో తగు నిర్ణయం తీసుకోనున్నట్లు కార్పొరేషన్ అధికారులు హామీ ఇచ్చారన్నారు. కానీ ఇటీవల కార్పొరేషన్ అధికారులు , కడప తాసిల్దారు మసీదు కమిటీ అనుమతి లేకుండా స్మశాన వాటికలో ప్రవేశించి వారి కార్యకలాపాలు సాగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వెంటనే మసీదు స్మశాన వాటిక స్థల స్వాధీనాన్ని ఆపకపోతే ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పిసిసి రాష్ట్ర కార్య దర్శులు వెంకటరమణారెడ్డి, చార్లెస్ ఎన్ ఎస్ యు ఐజిల్లా అధ్యక్షుడు బాబు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా

పలువురు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరంలోని 5వ డివిజన్ అశోక్‌నగర్‌లో కొమ్మలపాటి సురేష్ ఆధ్వర్యంలో 50 కుటుంబాలు వైసిపి నుంచి తెలుగు దేశం పార్టీలో చేరారు. మంగళవారం స్థానిక నాయకులుభారీగా స్వాగతం పలికారు. టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాస రెడ్డి, కడప నియోజకవర్గ ఇంచార్జి ఆర్ మాధవి రెడ్డి పలువురికి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు. వైసీపీ పాలనతో ప్రజలు విసిగిపోయారని చెప్పారు. కార్యక్రమంలో జనసేన ఇంఛార్జి సుంకర శ్రీనివాస్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్దన్ శాఖ రెడ్డి, నగర అధ్యక్షులు శివ కొండ రెడ్డి, కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పెద్ద ఎతున్న పాల్గొన్నారు.

శ్రీవారి సేవలో సింహాద్రిపురం భక్తులు

విశాలాంధ్ర-పులివెందుల: సింహాద్రిపురానికి చెందిన కొంత భక్తులు శ్రీవారి సేవలకు వెళ్లారు. టీమ్ లీడరు లక్ష్మికాంత్‌రెడ్డి, పాతపల్లె మహేశ్వరరెడ్డి, బాలకృష్ణారెడ్డితో పాటు మరికొంత మంది మహిళలు మొత్తం 11మంది భక్తులు సోమవారం శ్రీవారి నడకగన తిరుమలకు చేరుకున్నారు. మంగళవారం రోజున పుష్ప ఉద్యాన వనంలో శ్రీవాకి కోసం పూలను సేకరించారు. వారం రోజుల పాటు తిరుమల వెంకన్న సేవలో పాల్గొని సింహాద్రిపురం తిరుగుపయాణం చేపడతామని బాలకృష్ణారెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు.

రూ.20లు టికెట్ వసూలు చేయడం దారుణం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెం దుల నుంచి కేవలం 10కిలోమీటర్ల లోపు ఉన్న తమ గ్రామం ఆర్ తుమ్మలపల్లెకు రూ.20లు టికెట్ వసూలు చేయడం దారుణమని ఆ గ్రామ సర్పంచు గజ్జల అనూష మహేశ్వరెడ్డి తెలిపారు. ఆ మేరకు గ్రామ సర్పంచుతో పాటు గ్రామానికి చెందిన మరికొంత మంది ప్రజలు కలిసి మంగళవారం డిపో మేనేజరుకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి స్టాప్‌కు రూ.10లు అనంతరం రెండు వందల మీటర్ల దూరంలో వచ్చే తమ గ్రామం తుమ్మలపల్లెకు రూ.20లు చొప్పున వసూలు చేస్తున్నారన్నారు. గతంలో ఇదే విషయాన్ని ఎంపీ, డిపో మేనేజరు దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఇప్పటికైనా ఆర్టీసి అధికారులు స్పందించి తమ గ్రామానికి టికెట్ ధర తగ్గించాలని వారు కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో సర్పంచుతో పాటు రామాం జనేయరెడ్డి తదితరులు ఉన్నారు.

పవన్‌కు మతిభ్రమించింది: వైసీపీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ మతిభ్రమించి ఏదేదో మాట్లాడుతున్నారని వైసీపీ విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్.షాహీద్, జిల్లా నాయకులు బోరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి మండిపడ్డారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం వీరు విలేకరులతో మాట్లాడుతూ పవన్‌కల్యాణ్ లాంటి మనస్తత్వం ఉన్న వ్యక్తులు రాజకీయాలకు పనికి రారని దుయ్యపట్టారు. ఆయనను నమ్ముకుంటే కుక్క తోక పట్టుకొని గోదావరి ఈదినట్లుగా ఉంటుందనే విషయాన్ని ఆ పార్టీ కార్యకర్తలకు తెలిసిపోయిందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం చదువులపై మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యావ్యవస్థలో సంస్కరణలు తెచ్చిన నేపథ్యంలో ఇక్కడి విద్యార్థులు ఐక్యరాజ్య సమితి వేదికపై ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడగలిగారని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో పవన్‌కల్యాణ్‌కు ఇంగ్లీషు మాట్లాడే దమ్ముందా అని వారు సవాల్ విసిరారు. ఆంగ్ల విద్యపై దత్తపుత్రుడు పవన్ కడుపుమంటతో మాట్లాడుతున్నారని చురకలంటించారు. పవన్ తన తీరు మార్చుకోక పోతే గుణపాఠం తప్పదని వారు తేల్చిచెప్పారు. ఈ సమావేశంలో ఆ పార్టీకి చెందిన అబ్దుల్ కూడా పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ళ అరెస్ట్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మండలంలోని గోపవరం పంచాయతీలోని ద్వారకా నగర్‌లో పేకాట ఆడుతున్న సమాచారం అందడంతో ఎస్పీబీ సీఐ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి 26మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.14లక్షల 66వేల 600నగదు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. ద్వారకా నగర్‌లోని రామాలయం వద్ద గల మార్తల ఇంద్రసేనా రెడ్డి ఇంటిలో అక్రమ సంపాదన కొరకు డబ్బులు పందెముగా పెట్టి చట్ట వ్యతిరేకమైన మంగతాయి, జూదము ఆడుతున్నారని పక్కా సమాచారం మేరకు రూరల్ ఎస్ఐ చిరంజీవి, శివప్రసాద్, మరియు సిబ్బంది, ఎస్ఈబి ఇన్స్‌పెక్టర్ మోహన్‌రెడ్డి మరియు వారి సిబ్బంది కలిసి మెరుపుదాడులు నిర్వహించారు. దర్గా చౌషన్‌బాష మరియు 25మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

డార్మెంట్ రూమును ప్రారంభించిన మఠాధిపతులు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: విశ్వకర్మ విరాట్ భవణంలో డార్మెంట్ రూమును దాతల సహాయంతో రూమును మఠాధిపతులు తోట్లపల్లె ఆశ్రమం మఠాధిపతులు శ్రీశ్రీ విరజానందస్వాముల వారు, దివంగత మఠాధిపతుల పెద్ద కుమారులు వెంకటాద్రిస్వామి, ఈశ్వరిదేవి మఠాధిపతులు వీరశివకుమార్ స్వామి చేతులమీదుగా డార్మెంట్ రూములను విశ్వకర్మ రాష్ట్ర అధ్యక్షులు జేఏసీ నేత పావులూరి హనుమంతరావు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ భూతభవిశ్యత్ వర్తకాలాన్ని జరిగింది జరగబోయేది భక్తులకు తెలియజేసిన కాలజ్ఞానకర్త శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వాముల వారి పుణ్యక్షేత్రంలో విశ్వకర్మ విరాట్ అన్నదాన సత్రాన్ని ఏర్పాటుచేయడం అభినందనీయం అన్నారు. కుల,మతాలకు అతీతంగా నిత్యఅన్నదానం ఏర్పాటుచేయడం భక్తుల సహాయసహకారాలతోనే అన్నదాన కార్యక్రమం చేపట్టడం గర్వకారణం అన్నారు. ఈ సత్రాన్ని మరింత అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ విరాట్ కమిటీసభ్యులు పాల్గొన్నారు.

వైసీపీ వ్యతిరేక సునామీ

జగన్ కొట్టుకుపోవడం ఖాయం- అక్రమాన్ని నిలదీద్దాం-బాబు పక్షాన నిలుద్దాం : టీడీపీ ఇన్‌ఛార్జి భూపేష్ పిలుపు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ప్రస్తుతం రాష్ట్రంలో వీస్తున్నది వైకాపా వ్యతిరేక గాలి మాత్రమేనని ఎన్నికల నాటికి సునామీ వస్తుందని అందులో జగన్ కొట్టుకుపోవడం ఖాయమని జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ తెదేపా బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి హెచ్చరించారు. ఎర్రగుంట్ల నగర పంచాయతీ పరిధిలో 20వ వార్డు రాణివనంలో సోమవారం, 1వ వార్డు పరిధిలోని అంబేద్కర్ నగర్‌లో మంగళవారం భూపేష్ పార్టీ శ్రేణులతో కలిసి బాబుతో నేను -భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరాచక పాలనలో రాష్ట్రాభివృద్ధి కుంటుపడిందని, అభివృద్ధిలో రాష్ట్రం ఇరవై ఏళ్లు వెనక్కు వెళ్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని భూపేష్ తేల్చిచెప్పారు. 2024 ఎన్నికల్లో బాదుడు ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సిన అవసరం ఉందన్నారు.

వైసీపీకి ఓటమి ఖాయం: రానున్న ఎన్నికల్లో వైసీపీకి ఓటమి తప్పదని భూపేష్ హెచ్చరించారు. ప్రజలు వాస్తవాలు గ్రహించారని వైకాపాను చిత్తు చిత్తుగా ఓడించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబుపై ప్రభుత్వం పెట్టిన కక్షపూరిత కేసులను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

బాబుతో నేను కరపత్రాల పంపిణీ: బాబుతో నేను, భవిష్యత్‌కు గ్యారెంటీ పేరిట ముద్రించిన కరపత్రాలను పార్టీ శ్రేణులు ప్రతి ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేశారు. వైసీపీ ప్రభుత్వ కుట్రలు, చంద్రబాబు అరెస్టు తీరును ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను అందజేయడంతో పాటు పార్టీ మేనిఫెస్టోలోని పథకాలపై వివరించారు. పార్టీ అధినేత జుడీషియల్ రిమాండ్‌లో ఉన్న నేపథ్యంలో ఆ పార్టీ శ్రేణులు ఎలాంటి హంగు ఆర్భాటాలు లేకుండా పార్టీ కండువాలు ధరించి పతాకాలు చేతబూని నేరుగా ప్రజల ను కలుసుకుంటూ వాస్తవ పరిస్థితులను వివరిస్తుండడం గమనార్హం. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, మండల పర్యవేక్షకులు చదిపిరాళ్ల జయరామిరెడ్డితో పాటు స్థానిక శ్రేణులు కొండన్న, ప్రభుదానం, నాగ, రమేష్, సురేష్, సునంద్, గంగన్న, గంగరాజు, జాకోబ్, ఏలియా, వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

అభినవ దుర్యోధనుడు అరుణ్‌ప్రసాద్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కళ కాదు కేవలం వరం, అది కృషి సాధనల స్వయం వరం అని రాయలసీమ జానపద కళలు, లలిత కళలకు ఒక విశిష్ట స్థానం కల్పించాలని లలిత కళాభిరామ పింఛం సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపకులు, శిల్పకళాచార్య గొల్లపల్లి జయన్న తెలిపారు. తమ తల్లిదండ్రులైన గొల్లపల్లి రామయ్య, పిచ్చమ్మ జ్ఞాపకార్థం కళాకారుల ఆత్మీయ సత్కారం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కడప జిల్లా వాసి అయిన ప్రముఖ రంగస్థలం నటుడు, అభినవ దుర్యోధనుడు కడియంపాటి అరుణ్ ప్రసాద్‌ను ఘనంగా సన్మానించారు. జయన్న మాట్లాడుతూ అరుణ్ ప్రసాద్ నటుడుగా ఉజ్వల భవిష్యత్తు ఉందని, పౌరాణిక పాత్రలు వేయడంలో ఆయన వాచకం, అభినయం అద్భుతం అని కొనియాడారు. ఇలాంటి కళాకారులను ప్రోత్సహిస్తే రంగస్థల రంగం వైభవాన్ని తప్పకుండా సంతరించుకుంటుం దన్నారు. బద్వేలు ఎన్జీవో హోంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కడప, అన్నమయ్య జిల్లాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ హనుమంతు వెంకటసుబ్బయ్య, స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్ ఆర్.వి.సాయి కృష్ణ, మహారాష్ట్ర ఎస్.కె.బి సాంస్కృతిక పరిషత్ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోకుల్ సాగర్‌లు మాట్లాడుతూ భారత సంప్రదాయలను ప్రతిబింబించే కళలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు.

నేత్రదానం చేసిన వల్లెపు రాములు

విశాలాంధ్ర-తొండూరు: తొండూరు మండలం సైదాపురం గ్రామానికి చెందిన వల్లెపు రాములు (80 సంవత్సరాలు) మంగళవారం నేత్ర దానం చేశారు. రాములు మరణించ దంతో ఆయన కుమారుడు వెంకట రాములు, కోడలు పార్వతి, మనవళ్లు గంగాధర్, ప్రతాప్‌లు నేత్రదానానికి అంగీకరిస్తూ స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజుకు సమాచారం ఇవ్వడంతో టెక్నీషియన్ హరీష్‌తో కలిసి మృతుని స్వగృహం నందు పార్థివ దేహం నుండి కార్నియాలను సేకరించి వాటిని హైదరాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపినట్లు రాజు తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కుటుంబం లోని వ్యక్తి లేదా బంధువులు, సన్నిహితులు ఎవరైనా మరణించినట్లు అయితే ఆ కుటుంబ సభ్యులకు నేత్రదానం పై అవగాహన కల్పించి 9966509364 లేదా 7093204537 నంబర్లకు సమాచారం ఇచ్చినట్లయితే పార్థివ దేహం వద్దకే వచ్చి కార్నియాలను సేకరిస్తామన్నారు. మనిషి మరణించిన కూడా జీవించడం ఒక్క నేత్రదానం తో ఇద్దరు అంధులకు చూపు ఇవ్వడం తోనే సాధ్యం అని,కావున నేత్రదాన కార్యక్రమం ప్రతి ఒక్క కుటుంబ సంప్రదాయం గా అలవరచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు గ్రామ పెద్దలు, బంధువులు, సేవాసమితి బృందం కృతజ్ఞతలు తెలిపి అభినందించారు.

ఆర్‌ఎస్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర - చెన్నూరు : ఒకదీపంతో మరొక దీపం వెలిగించాలి ఆ కారణజన్ముల చరణాలకు ప్రణమిల్లితున్నాయి. నేను స్వయం సేవకుడను ప్రతి కార్యక్రమంలో నాది అని భావిస్తూ పాల్గొంటాను ఇది నా అదృష్టం అని భావిస్తూ ప్రతి ఆర్ఎస్ఎస్ కార్యకర్త పాల్గొన్నారు. నా దేశ పుణ్యమూర్తులను తలుచుకోవడం నా భవిష్యత్ తరానికి తెలియజేయడం నా బాధ్యత అదే దేశభక్తి అనే ప్రతి కార్యకర్త భావిస్తారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ పారిశ్రామికవేత్త చంద్రశేఖర్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్య వక్త ప్రాంత ప్రచారక్ విజయ ఆదిత్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్ఎస్ఎస్ ప్రాంత ప్రచారక్ ఆంధ్ర ప్రదేశ్ విజయ ఆదిత్య మాట్లాడుతూ భారత విశ్వ గురువుగా ఒడి ఒడిగా అడుగులేస్తున్న వేళ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 98 సంవత్సరాలు పూర్తి చేసుకుని 99 వ సంవత్సరంలోకి అడుగులేస్తున్న శుభదినమే విజయదశమి పర్వదినం. దేశం నిర్మాణం భాగస్వామిలై స్వయం సేవకులకు డాక్టర్ జీ నీవు నాటిన ఆర్ఎస్ఎస్ అనే మొక్కదినదిన ప్రవర్ధమానమై దేశమంతావిస్తరించినది హిందు మత రక్షణకు నీవు నడిచిన మార్గంలో నడుస్తాం1925 లోవిజయదశమి రోజున ఆర్ఎస్ఎస్ స్థాపించ బడి నదిరాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 99 సంవత్సరాల క్రితం విజయదశమి రోజున కేవలం 18 మందితో, ఎంతో ముందు చూపుతో, స్వాతంత్ర సమరయోధుడు,మహానుభావుడు, శ్రీ శ్రీ శ్రీ కేశవరావు బలే రామ్ ఎడ్గేవార్ స్థాపించడం జరిగింది.అది ఈరోజు ప్రపంచంలోనే అతి గొప్ప సంస్థ, సుమారు పది లక్షల మంది, దేశ క్షేమం కోసం ప్రాణాలర్పించే కార్యకర్తలు ఉన్న గొప్ప సంస్థ, ప్రపంచంలోని ఎందరో మహానుభావులు గొప్ప సంస్థగా కీర్తించబడుతున్న సంస్థ ఇది, దీనిని శ్రీ కేశవరావు ఎడ్గేవార్ గారు స్థాపిస్తే, ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి దానిని ముందుకు తీసుకెళ్లిన వ్యక్తి,భరతమాత ముద్దుబిడ్డ, గొప్ప దేశభక్తుడు, శ్రీ శ్రీ శ్రీ గురూజీ (గోల్వార్కర్) , శ్రీ కేశవ రావు ఎడ్గేవారు తన చివరి రోజులలో ఆర్ఎస్ఎస్ గురించి మాట్లాడిన గొప్ప సందేశం వారి మాటల్లో వినండి మిత్రులారా, వారి పక్కన శ్రీ గురూజీ(గోల్వార్కర్)గారిని కూడా చుడండినేను కూడా గత 5 సం.గా ఆర్ఎస్ఎస్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ లో కార్యకర్తగా ఉన్నాను, ఇప్పటికి కూడా ఆ సంస్థ కార్యక్రమాలకుహాజరవుతుంటాను, ఇది నా అదృష్టంగా భావిస్తూ,ఆ కారణజన్ముల చరణాలకు ప్రణమిల్లితున్నాను ఒకదీపంతో మరొక దీపం వెలిగించాలి ఇదే ఆర్ఎస్ఎస్ సంస్థాగత సూత్రం డాక్టర్ హెడ్గేవారు ఎటువంటి ఆర్భాటమూ లేకుండా ఒక్కొక్క వ్యక్తిని కలిసి నచ్చజెప్పే పద్ధతిని అనుసరించారు. ఒక దీపంతో మరొక దీపాన్ని వెలిగించాలనే పద్ధతిని అమలు చేశారు. ఈ పద్ధతిలోనే స్వయంసేవకుల సంఖ్య ఒకటినుండి పదికి, పదినుండి వందకు. వంద నుండి వేయికి ఇలా విస్తరించుకొంటూ ప్రగతిగాంచింది. స్వయంసేవకుల సంఖ్యలో పెరుగుదల సహజంగా శాఖల వృద్ధికి, అది మరల స్వయంసేవకుల సంఖ్యలో వృద్ధికి దారితీసింది. ఈ విధంగా సంఘం అధికాధికంగా విస్తరించుతూ వచ్చింది. సంఘ గంగ దూరతీరాలకు ప్రవహిస్తూ వచ్చింది. హిమాలయం సమారభ్య యవధిందూ సరోవరం తం దేవా నిర్మితం దేశం హిందుస్థానం ప్రచక్షతే హిమాలయ పర్వతముల నుండి హిందూ మహాసముద్రం వరకు గల ఈ విషయాల దేశము దేవతలచే నిర్మించబడిన స్వతసిద్ధమైన దేశం ఇదే హిందుస్థానము లేదా హిందూ దేశంగా ప్రసిద్ధి చెందింది. అని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బాబుతో నేను ..ఊరూరా జగనాసుర దహనం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలో గ్రామ గ్రామాన ప్రజలు జగనాసుర దహన కార్యక్రమాలు చేపట్టారని తెలుగుదేశం పార్టీ కడప నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ వివిఎస్ అమీర్‌బాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆలంఖాన్ పల్లె లక్ష్మీరెడ్డి, మన్మోహన్ రెడ్డిలు అన్నారు. మంగళవారం కడప నగరంలోని 48వ డివిజన్లోని రామచంద్రాపురంలో బాబుతో నేను అనే కార్యక్రమంలో బాగంగా విస్తృతంగా పర్యటన చేస్తూ ప్రజలకి చంద్రబాబు అక్రమ అరెస్ట్ పైన, భవిష్యత్తుకి గ్యారెంటీ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ తెలుగుదేశం పార్టీ కడప నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ వి ఎస్ అమీర్ బాబు, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆలంకానిపల్లె లక్ష్మీ రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు మన్మోహన్ రెడ్డి లు బాబుతో నేను కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహానాడులో జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పేదలకు ఆరు మేనిఫెస్టో పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. సంక్షేమ పథకాలను, మేనిఫెస్టో ను ఆయన అధికారం లోకి రాగానే ప్రజలకు ఉపయోగపడే రీతిలో పరిపాలన సాగిస్తారాన్నారు. మన తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదవాళ్లను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి పథంలో నడిపించడానికి చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోను తయారు చేయడం జరుగుతోంది కాబట్టి మీరందరూ కూడా నారా చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని బలపరచాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, కడప తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, కడప నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, కడప నగర ఉపాధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది లింగాల శివ శంకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేష్, మాజీ వార్డు నెంబర్ జయరాం రెడ్డి, పాలకొండ స్వామి మాజీ చైర్మన్ ఓబుల్ రెడ్డి, మాజీ ఎంపీటీసి పిచ్చయ్య, శివాలయం గుడి మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ బాబా ఫక్రుద్దీన్, పల్లె సుధాకర్ రెడ్డి, కొండయపల్లి నాగేంద్ర నాయుడు, 6 వ డివిజన్ సీనియర్ నాయకులు మామిళ్ళ శివ, ఉక్కయ్య పల్లె రాజన్న యాదవ్, రవిశంకర్ యాదవ్ ,బుడిగ జంగం కాలనీ రాజు, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాసర అలీ, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కో వేలకుంట్ల శ్రీనివాసులు, మహిళా నాయకురాలు మాజీ నగర మహిళా అధ్యక్షురాలు చిప్పగిరి మీనాక్షి , అరుణ, బీదోళ్ళస్వర్ణలత, తాటి గిరి నిర్మల, 47 వ డివిజన్ సీనియర్ నాయకులు వీరభద్రయ్య, భవన కార్మిక నాయకుడు వెంకటయ్య, రాయల్ కరిముల్లా, మృత్యుంజయ కుంట రమేష్ బాబు, రామచంద్రాపురంలోని ముఖ్యమైన నాయకులు, యువ నాయకులు వెంకటేష్ , వెంకటరమణ, సుబ్బారాయుడు, ఈర్ల ప్రసాద్, ఈర్ల శివరావు, మల్లికార్జున, సుధాకర్, ఉపేంద్ర, శ్రీనివాసులు, కృష్ణయ్య, సురేష్, కౌశిక్ కుమార్, గంగ కుమార్, శివ, శంకర్, ఆంజనేయులు, వెంకటసుబ్బయ్య, భువనేశ్వర్, చంద్ర ప్రతాపరెడ్డి, రమణారెడ్డి, గౌతంరెడ్డి, విష్ణువర్దన్ రెడ్డి, శివారెడ్డి, కొండారెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కడప నగర నాయకులు, డివిజన్ ఇన్చార్జిలు, క్లస్టర్ ఇన్చార్జిలు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

వైభవంగా శమీపూజోత్సవం, కలశోత్సవం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీంబ్రహ్మేం ద్రస్వాముల వారి ఆలయం నందు అంగరంగ వైభవంగా దేవి నవరా త్రుల మహోత్సవాలు నిర్వహించారు. అందులో భాగంగానే మంగళ వారం ఉదయం తెల్లవారుజా మునుండే (విజయదశమి) సుప్రభాత సేవలు, అభిషేకాలు, రాత్రికి అంగరంగ వైభవంగా భక్తుల మధ్య పండితుల మధ్య ప్రత్యేక శమీ పూజోత్సవం శ్రీవీరబ్రహ్మేంద్రస్వాముల వారు గోవిందమాంబ ఈశ్వర దేవి ఉత్సవ విగ్రహాలతో స్థాణిక ఐదురోడ్ల కూడలి ఉన్న జమ్మిచెట్లుకు మేళతాలాలు, మంగళ వాయిద్యాలతో జమ్మిచెట్టుకు ప్రత్యేకపూజలు చేపట్టి భక్తులు తీర్ధప్రసా దాలు అందచేశారు. అదేవిధంగా రాత్రికి కలశోత్సవం ఉభయదాతల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో కూడ ప్రత్యేకంగా అమ్మవారికి ప్రత్యేకపూజలు, అభిషేకాలు వివిధ రకాల కుంకుమార్చనలు పూజలు అందుకొని అమ్మవారి శాల నుండి నర్సన్నపల్లె సమీపంలో ఉన్న జమ్మిచెట్టు వరకు భారీఊరేగింపుతో ఆర్యవైశ్య కమిటీ ఆధ్వర్యంలో బాణాసంచాలతో కుటుంసమేతంగా అమ్మవారి ప్రత్యేక ఉత్సవంలో పాల్గొన్నారు. ఎస్ఐ విద్యాసాగర్ ప్రత్యేకంగా ఉత్సవాలు సంధర్భంగా బందోబస్తును ఏర్పాటుచేశారు. బ్రహ్మంగారి ప్రధాన శిశ్యుడు ఆశీస్సులు పెద్దపీరయ్య కుమారుడు సిద్ధయ్య స్వాములవారి ముడమాలలో వెలిసి ఉన్న సిద్ధయ్యగారి మఠంలో కూడ దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వాములవారి తీర్ధప్రసాదాలు ఆశీస్సులు అందుకున్నారు.

స్వచ్ఛందంగా రక్తదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఫ్రెండ్స్ బ్లడ్ డోనార్స్ ఫౌండేషన్ టీం మెంబర్ కట్టుబడి దస్తగిరి బాషా కువైట్ దేశంలోని సెంట్రల్ బ్లడ్ బ్యాంక్(జాబ్రియా)లో స్వచ్ఛంగా రక్తదానం చేసినట్లు ఫ్రెండ్స్ బ్లడ్ డోనర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు మొహమ్మద్ ఉమర్ తెలిపారు. స్వచ్ఛందగా రక్తదానం చేసిన కట్టుబడి దస్తగిరి బాషను అధ్యక్షులు ఉమర్ కృతజ్ఞతలు తెలిపారు. అన్ని దానాల్లో కెల్ల అన్నదానం గొప్పదని, ఆపద సమయంలో, రోడ్డు ప్రమాదాల్లో ఎందరికో రక్తం అవసరం ఉంటుందని అటువంటి వారికి రక్తం ఇవ్వడానికి యువత ముందుకు రావాలన్నారు. ఒకరు దానం చేసే రక్తం మరొకరికి ప్రాణదానం అన్నారు. రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యం మరింత మెరుగ్గా ఉంటుందని అన్నారు. ఆరోగ్యంగా ఉండేవారు మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చునని, రక్తదానం చేయడం వల్ల కొత్త రక్తకణాల ఉత్పత్తి జరుగుతుందని తద్వారా కొత్తరక్తం వస్తుందని, ఆరోగ్యాన్ని కాపాడటంలో రక్తకణాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేసే గుణాన్ని ఏర్పరచుకోవాలన్నారు. రక్తదానం చేయువారు మరియు అత్యవసర పరిస్థితుల్లో రక్తం కావాలి అనే వారు 80740 33598 అనే నంబరుకు సంప్రదించాలని ఫ్రెండ్స్ బ్లడ్ డోనార్స్ ఫౌండేషన్ అధ్యక్షులు ఉమర్ తెలిపారు.

అబ్బిరెడ్డిస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే డా.సుధ

విశాలాంధ్ర-అట్లూరు : విజయ దశమి వేడుకలు శ్రీశ్రీశ్రీ అవధూత అబ్బిరెడ్డిస్వామి ఆలయంలో వైభవంగా జరిగాయి. 8వ వార్షికోత్సవం చివరి రోజు మంగళవారం అబ్బిరెడ్డిస్వామి వారిని ఆలయ ధర్మకర్త పోతిరెడ్డి రెడ్డయ్య ఆహ్వానం మేరకు బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధ స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బద్వేల్ నియోజక వర్గ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. మధ్యాహ్నం సుమారు 3వేల మందికి భారీ ఎత్తున అన్నదానం నిర్వహించారు. రాత్రికి యల్లమ్మతల్లి గ్రామోత్సవం అట్లూరు క్రాస్ రోడ్డు నుండి ఎగువపల్లె, ఉప్పుటూరుకాలనీ, చిట్టాయపల్లె కాలనీ, చెర్లోపల్లె కాలనీ తదితర కాలనీల గుండా యల్లమ్మ తల్లి గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ గ్రామోత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా కేరళకు చెందిన బ్యాండుమేళాలు కళాకారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తులకు ఎలాంటి లోటుపాట్లు కలుగకుండా ఆలయ ధర్మకర్త పోతిరెడ్డి రెడ్డయ్య దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షురాలు పొత్తపి రమాదేవి, స్టేట్ ఫారెస్టు డైరెక్టర్ మల్లికార్జునరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ మల్లికార్జునరెడ్డి, రెడ్డిపల్లె సర్పంచ్ నాగం నరసారెడ్డి, వరికుంట సర్పంచ్ రమణ, వైసీపీ నాయకులు దున్నూతల చిన్నబయపురెడ్డి, బోవిళ్ల లక్ష్మీనరసారెడ్డి, దున్నూతల రామచంద్రారెడ్డి, బోవిళ్ల నరసింహారెడ్డి, తప్పెట గంగిరెడ్డి, అగ్రహారం నరసారెడ్డి, సింగన ఓబుల్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, నవీశ్వరరెడ్డి, దున్నూతల విష్ణువర్ధన్‌రెడ్డి, మారారెడ్డి, దున్నూతల ప్రతాప్‌రెడ్డి, ఇరిగేషన్ వేణుగోపాల్‌రెడ్డి, ముడమాల మహేశ్వర్‌రెడ్డి, గంగిరెడ్డి, ఉప్పత్తి సుబ్బారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, కొల్లు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ రాజరాజేశ్వరి దేవాలయంలో అన్నదానం

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : కడప నగరం నాగరాజు పేట లోని శ్రీ రాజరాజేశ్వరి దేవాలయంలో దసరా సందర్భంగా మంగళవారం నెల్లూరు రెడ్డయ్య, నెల్లూరు విజయనిర్మల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం నుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు చేరివచ్చి తమ మ్రొక్కు లు తీర్చుకొని తీర్థ ప్రసాదాలు పుచ్చుకున్నారు. అనంతరం చెరివచ్చిన వేలాది మంది భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమం లో చంద్రశేఖర్, నంద్యాల ప్రసాద్, మహేష్, సావిత్రమ్మ, శివ నాగన్న అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

డాక్యుమెంటు పోయినది

నంద్యాల జిల్లా నంద్యాల మండలంలో 20/203 గల డోర్‌నెంలో నివాసం ఉండే బి. వినోద్‌కుమార్ అను నాకు సంబంధించిన కడప జిల్లా, కడప మండలంలో మహోడి ఇంటికి సంబంధించిన లింకు డాక్యుమెంట్ నెం. 1272/1994, 2686/1996, 1428/2007, 9443/ 2007, 9442/ 2007, 400/2013 గల డాక్యుమెంట్లు నంద్యాల నుండి ప్రొద్దుటూరుకు వెళుతుండగా మార్గమధ్యలో పోయినది. ఎవరికైనా దొరికియెడల ఈ క్రింది నెంబరుకు తెలియజేయవలెను.

సెల్: 8143610083

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా

భువనేశ్వరిని కలిసిన సుగవాసి ప్రసాద్ బాబు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: మంగళవారం ఉదయం"నిజం గెలవాలి" పేరుతో నారా భువనేశ్వరి బస్సుయాత్ర ప్రారంభోత్సవం సందర్భంగా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనం ఆశీస్సులు కోసం విచ్చేసిన నారా భువనేశ్వరికి మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు, రాయచోటి నియోజకవర్గ టీడీపీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు తిరుమలలో భువనేశ్వరితో కలిసి స్వామి వారిని దర్శనం చేసుకొన్నారు. ఎటువంటి ఆటంకాలు లేకుండా ..!!నిజం గెలవాలి బస్సుయాత్ర తెలుగుదేశం అధినేత మాజీ సీఎంచంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ తో మరణించిన వారి కుటుంబాలకు పరామర్శ కార్యక్రమం దిగ్విజయంగా జరగాలని ,త్వరగా నారా చంద్రబాబు నాయుడు విడుదల అయ్యి ప్రజల్లో తిరగాలని మనసారా దేవుణ్ణి తలుచుకుని భువనేశ్వరికి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

దసరా సెలవుల్లో చదవడం మాకిష్టం

విశాలాంధ్ర-పీలేరు:- దసరా సెలవుల్లో చదవడం మాకిష్టం, అంతేకాకుండా గ్రంథాలయం ద్వారా తెలియని విద్యకు సంబందించిన విషయాలు తెలుసుకున్నామని పీలేరు గ్రంథాలయంలో వచ్చిన విద్యార్థులు, పాఠకులు తెలిపారు. దసరా సెలవులు సందర్భంగా పీలేరు గ్రంథాలయ అధికారి అమరనాథ్ ప్రత్యేకంగా గ్రంథాలయంలో విద్యార్థులకు కావలసిన క్విజ్, జనరల్ నాలెడ్జి, పోటీ పరీక్షలకు ఉపయోగపడే నూతన పుస్తకాలు ఏర్పాటు చేయడం జరిగింది. వరుసగా ఎనిమిదవ రోజు గ్రంథాలయం నందు చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించటం జరిగినదని అమరనాథ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాటలాడుతు ఉదయం 8 నుండి 8:30 వరకు స్టోరీ లిజనింగ్ 8:30 నుండి 10 వరకు విద్యార్థులు చే గ్రంథాలయంలోని పుస్తకాలను చదివించడం జరిగినదని తెలిపారు.10.10 నుండి10:30 వరకు పుస్తక సమీక్ష, 10:30 నుండి11:00 వరకు కథ చెప్పడం,11:00 నుండి 12:00 వరకు రిసోర్స్ పర్సన్ బి . నాగరాజు. ఎస్ ఏ ఇంగ్లీష్, జి.కె.క్లాస్ చెప్పి%శీ%చటం జరిగినదని తెలిపారు.అలాగే జిల్లా పరిషత్ పాఠశాల పీ మంజుల టీడీసీల్ వారిచే విద్యార్థులుకు యోగ, ఎక్సర్సైస్ , క్రాఫ్ట్ పోటీలు నిర్వహించటం జరిగినదని అన్నారు.ఈ కార్యక్రమంలో 34 మంది విద్యార్థులు పాల్గొన్నారని అనంతరం పిల్లలు ఎంతో ఉత్సాహంగా ముగింపు సందర్భంగా వీ లవ్ రీడింగ్ పేరుతో కేక్ తెప్పించుకొని కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.దసరా సెలవుల్లో నిర్వహించిన చదవడం మాకిష్ట%శీ% కార్యక్రమం సందర్భంగా 15 నుండి 24 వరకు జరిగిన వివిధ పోటీలలో గేలుపొందిన విజేతలకు బహుమతులు ఇవ్వడం జరిగిందని తెలిపారు.

గైర్హాజరుపై చింతల అసహనం

విశాలాంధ్ర-పీలేరు: మంగళవారం స్థానిక డిగ్రీ కళాశాల యందు జాబ్ మేళా నిర్వహణపై సమావే శనికి గైర్హాజరైన వాలంటరీలు, గృహసారథులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది ఎంతమంది హాజరయ్యారు అని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆరా తీశారు .కార్యదర్శులు మండల వ్యాప్తంగా ఏడు మంది హాజరవ్వడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు .అలాగే వాలంటరీలు వచ్చి హాజరు అయ్యామని సంతకాలు చేయాల్సిందిగా ఆదేశించారు.పలు కార్యక్రమాల్లో గతంలో హాజరు కాని వారిపై నిమ్మకున్న చింతల ఒక్కసారిగా ఆగ్రహం ,అసహనం వ్యక్తం చేశారు.

విశేష అలంకరణలో నల్ల వీర గంగమ్మ

విశాలాంధ్ర-పీలేరు: వాల్మీకిపురం పట్టణం లో వెలసిన నల్ల వీర గంగమ్మ ఆలయంలో విజయదశమి సందర్భంగా గత పది రోజులుగా విశేష అలంకరణలతో అమ్మవారిని దర్శించు కున్న ప్రజలు మంగళవారం ఉదయం అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు .మంగళవారం ఉదయం పట్టణంలో అమ్మవారి ఊరేగింపు మంగళ వాయిద్యాల మధ్య నిర్వహించారు .అడుగడుగున హారతులు బట్టి జనం ఆరాధించారు.

పేదలకు అన్నదానం

విశాలాంధ్ర -రాజంపేట: విజయదశమి పర్వదినం సందర్భంగా ఆకలితో ఉన్నటువంటి నిరుపేదలను ఆదుకునేందుకు తన వంతు సహాయంగా మంగళవారం కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్నటువంటి నిరుపేద అభాగ్యులకు శ్రీకాంత్ స్టూడియో అధినేత, సంఘ సేవకుడు వర్దిబోయిన శ్రీధర్ ఆహార పొట్లాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయదశమి రోజున నిరుపేద అభాగ్యుల ముఖాలల్లో కూడా ఆనందం చూడాలన్నదే తన లక్ష్యమన్నారు. ఆపదలో ఉన్నటువంటి వారికి తన వంతు సహాయ సహకారాలు అందించడమే లక్ష్యంగా కృషి చేయడం జరుగుతుందన్నారు.

మాతమ్మ తల్లికి పట్టు వస్త్రాలు సమర్పణ

విశాలాంధ్ర- సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండల కేంద్రంలో పెద్ద మాదిగపల్లెలో వెలసివున్న శ్రీ మాతమ్మ తల్లి ఆలయంలో దసరా ఉత్సవాల్లో భాగంగా యర్రపురెడ్డి అజయ్ రెడ్డి, ఏపీ టూరిజం డైరెక్టర్ అజంతా రాణిలు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ విజయదశమి రాష్ట్ర ప్రజలందరికీ విజయాలు శుభాలు కలగాలని అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో రవి ప్రకాష్ రెడ్డి, రెడ్డిచర్ల ధనంజయ,వ్యాయమ ఉపాధ్యాయుడు నాగార్జున, అరుణ్, బాబు రెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

చంద్రబాబు ఆరోగ్యం కొరకు పూజలు

విశాలాంధ్ర-పీలేరు : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగా ఉండాలని వాల్మీకిపురంలో మదనపల్లె రోడ్డు యందు ఆంజనేయస్వామి విగ్రహానికి స్థానిక తెదేపా నాయకులు పూజలు నిర్వహించి ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జు న రెడ్డి, సీనియర్ నాయకులు ఒలిగట్ల వెంకటరమణ, మాజీ సర్పంచ్ రాజేంద్ర ఆచారి, నాయకులు కోసూరి చంద్ర, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ముని వెంకటరమణ, నాయకులు బుక్కసం రామకృష్ణ, కోసూరి రమేష్ ,పివి నారాయణ ,మైనార్టీ నాయకులు సయ్యద్ బాషా, మోహిద్దిన్ అలీ ఖాన్ ,షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-సుండుపల్లి: నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సుండుపల్లె మండలంలోని మాచిరెడ్డిగారిపల్లి గ్రామపంచాయతీ నల్లగుట్టపల్లి దుర్గమ్మ ఆలయంలో గ్రామస్తులు సోమవారం అభిషేకం నిర్వహించారు. ఉదయం నుండి దుర్గమ్మ ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం గ్రామస్తులందరూ కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి హెూమం నిర్వహించారు. ప్రతి ఏడాది అంగరంగ వైభవంగా గ్రామస్తులు దసరా ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. మంగళవారం పెద్ద సంఖ్యలో భక్తులకు అన్నదానాన్ని గ్రామస్తులు నిర్వహించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సంబేపల్లె మండల పరిధిలోని కర్నూలు చిత్తూరు జాతీయ రహదారి నారాయణరెడ్డి పల్లె పెట్రోల్ బంకు వద్ద సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమా దంలో నాగ ముని కి గాయాలయ్యాయి. వివరాల మేరకు నారాయణరెడ్డి పల్లెకు చెందిన నాగ ముని పెట్రోల్ బంక్ నుండి రోడ్డు దాటుతుండగా రాయచోటి నుండి సంబేపల్లి వైపు వెళుతున్న స్కూటర్ ఢీకొన్న సంఘటనలో తీవ్ర గాయాల య్యాయి. గాయపడిన అతనిని రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి మెరుగైన చికిత్స నిమిత్తం తిరుపతికి తరలించినట్లు పోలీసులు తెలిపారు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తునట్లు తెలియజేశారు.

టీడీపీ నేతల జగనాసుర దహనం నిరసన

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ దేశం చేస్తోంది రావణాసుర దహనం-మనం చేద్దాం జగనాసుర దహనం. అరాచక, విధ్వంసక పాలన సాగిస్తున్న సైకో జగనాసురుడి పీడ పోవాలని నినదిద్దాం...అంటూ నారా లోకేష్ గారి పిలుపు మేరకు మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు ఆదేశాలతో సోమవారం రాత్రి 7 నుంచి 7.05 వరకు 5 నిమిషాల మధ్యలో గాలివీడు రోడ్డులోని టీడీపీ కార్యలయం నందు సైకో పోవాలి అని రాసి ఉన్న పత్రాలను ప్రదర్శన చేసి దహనం చేశారు. ప్రసాద్ బాబు సైన్యం .సైకో జగన్ అనే చెడుపై, చంద్రబాబు అనే మంచి సాధించబోయే విజయానికి సూచికగా ఈ దసరా పండగను జరుపుకుందాం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు అందరూ హాజరై విజయవంతంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.

కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న చమర్తి జగన్ మోహన్ రాజు

విశాలాంధ్ర -రాజంపేట: మండల కేంద్రంలోని ఊటుకూరు గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకట రాజంపేట గ్రామం నందు వెలసియున్న శ్రీ.శ్రీ కనక దుర్గ అమ్మవారి ఆలయం నందు దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 9వ రోజు ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ చంద్రబాబు కడిగిన ముత్యం వలే బయటకు రావాలని, సైకో పాలన నుంచి ప్రజలకు విముక్తి కలిగించాలని,త్వరలో జరగబోయే కురుక్షేత్ర యుద్ధంలో తెలుగుదేశం పార్టీ అఖండ విజయం సాధించాలని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు మీడియాకు తెలిపారు.అంతకుముందు జగన్ మోహన్ రాజును ఆలయ నిర్వాహకులు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ఘనంగా పూర్ణకుంభ స్వాగతం పలికారు అనంతరం ఉద్దండపు సుధాకర్,పోలా శేఖర్ రాయల్, చంద్ర,భార్గవ్ ,పోలా రమణ తదితరులు గజమాలతో ఘనంగా సత్కరించి,తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో శవనవారిపల్లె సర్పంచ్ కోటయ్య నాయుడు, సీనియర్ నాయకులు బండారు బాలయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ రాజు, విజయ్ కుమార్ నాయుడు, నాగేంద్ర, వెంకటేష్ యాదవ్, సుబ్రహ్మణ్యం నాయుడు, సాంబశివ నాయుడు, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దశమి మహోత్సవం

విశాలాంధ్ర-గాలివీడు: మండల వ్యాప్తంగా వివిధ గ్రామ పంచాయతీలలో ఉన్న అమ్మవారి ఆలయాల యందు దసరా మహెూత్సవాన్ని ప్రజలు ఘనంగా నిర్వహించారు. గత పది రోజులుగా అమ్మవార్లకు అభిషేకాలు, నైవేద్యాలు వంటి పూజా కార్యక్రమాలను వేద పండితులచే నిర్వహించారు, ముఖ్యంగా గుండ్ల చెరువు పంచాయతీ పశువుల వాండ్లపల్లికి సమీపంలోని దుర్గామాత వివిధ అలంకారాలలో, రూపాలలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ నిర్వాహకులు ప్రమోద్ స్వామి దర్శనానికి వచ్చిన భక్తులకు ప్రతిరోజు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నూలివీడు పంచాయతీ నాగూరు వాండ్లపల్లెకు సమీపంలో వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయంలో కూడా దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ప్రతిరోజు ఉదయం పూట అభిషేకాలు సాయంత్రం తీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారి ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాతను ఊరేగింపు ఉత్సవ కార్యక్రమాన్ని కన్నులు విందుగా నిర్వహించారు.అమ్మవారి ఎదుట కళాకారులు నిర్వహించిన వివిధ రకాల నృత్యాలు రావణాసురుని వద్ద ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి.నక్కలవాండ్ల పల్లె మెర్లచెరువులో అమ్మవారికి చక్రస్నానం చేయడంతో ఉత్సవం ముగిసింది.

నల్లగంగమ్మ సన్నిధిలో జెడ్పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి: సంబేపల్లె శ్రీ దేవరరాయి నల్లగంగమ్మ తల్లిని దసరా ఉత్సవాల సందర్భంగా సోమవారం సాయం త్రం జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు గావించారు. ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందించి సత్కరించారు. తొమ్మిది రోజులపాటు వైభవంగా నల్లగంగమ్మ తల్లి ఆలయంలో దసరా ఉత్సవాలు వైభవంగా జరుగుచుండడం అభినందనీయమని దేవనాథ రెడ్డి తెలిపారు. మాజీ సర్పంచ్ బట్టా ప్రభాకర్ నాయుడు, గడికోట చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం నందు ప్రతిరోజు మధ్యాహ్నం, రాత్రి, భక్తుల సౌకర్యార్థము అన్న ప్రసాదం ఏర్పాటు చేయడమైనది అని ఆలయ చైర్మన్ శ్రీమతి పాలం రెడ్డి విజయమ్మ గారు ఆలయ ఈవో శ్రీ డివి రమణారెడ్డి తెలియజేశారు.

బంగారు కమ్మలు, ముత్యాలహారం బహుకరణ: సంబేపల్లె లోని శ్రీ దేవరరాయి నల్లగంగమ్మ తల్లికి రాయచోటికి చెందిన కె ఆర్ ప్రతాప్ ఆచారి, స్వర్ణ కుమారి,సాయిలోకేశ్, వినోద్ కుమార్ లు 12 గ్రాముల బంగారు కమ్మలు, 70 గ్రాముల ముత్యాల హారం లను మంగళవారం బహుకరించారు.దాతలుచే ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ మునగా మురళీ స్వామి, ఈట్ కొండారెడ్డి లు ప్రత్యేక పూజలు నిర్వహింప చేసి తీర్థ ప్రసాదాలు అందించి దుస్సాలువతో సత్కరించారు.

చమర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన మండల అధ్యక్షులు

విశాలాంధ్ర -రాజంపేట: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కింజారపు అచ్చ న్నాయుడు నిర్ణయం మేరకు, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులుగా ఎంపికైన సందర్భంలో భాగంగా చమర్తి జగన్ మోహన్ రాజును రాజంపేట పార్లమెంట్ క్యాంపు కార్యాలయంలో రూరల్ టిడిపి మండల అధ్యక్షులు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల రూరల్ అధ్యక్షులు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు మాట్లాడు తూ జగన్ రాజు నేతృత్వంలో రాజంపేటలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఒక సైనికుడిగా పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ టిడిపి జనరల్ సెక్రటరీ చెప్పలి చెన్నకేశవ, మాజీ సర్పంచ్ పత్తిపాటి రవి, మిట్టమీదిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు గుదారు విష్ణువర్ధన్ చౌదరి, చవనవారిపల్లి సర్పంచ్ కోటయ్య నాయుడు సోదరుడు జంపయ్య నాయుడు, సురేష్, కూచువారిపల్లి ఎంపీటీసీ , ఊటు కూరు సీనియర్ పార్టీ నాయకులు మలిశెట్టి సుబ్బరాయుడు పాల్గొన్నారు.

ఎస్డీకేఆర్ డిగ్రీ కళాశాల నూతన భవనం ప్రారంభం

విశాలాంధ్ర వీరబల్లి : అత్యాధునిక హంగులతో గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు వీరబల్లి మండలంలో అన్ని రకాల సౌకర్యాలతో కళాశాల నిర్మించడం అభినందదగ్గ విషయమని రాజకీయ ప్రముఖులు పేర్కొన్నారు.సోమవారం ఎస్డీకేఆర్ డిగ్రీ కళాశాల నూతన భవన ప్రారంభోత్సవంలో పాల్గొని యాజమాన్యానికి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలలో అన్ని రకాల సదుపాయాలు ఉన్నాయని వాటిని పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అందిచాలని కళాశాల డైరెక్టర్ రవిశేఖర్ రెడ్డి, వీఆర్డీఎస్ సురేంద్ర రెడ్డిని కోరారు. అనంతరం రాజకీయ ప్రముఖులను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు రమేష్ కుమార్ రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, సుగవాసి ప్రసాద్ బాబు, అన్నమయ్య జిల్లా బీజేపీ అధ్యక్షుడు సాయి లోకేష్, వైసీపీ సీనియర్ నాయకులు గాలివీటి విజయ భాస్కర్ రెడ్డి, ఎంపీపీ రాజేంద్రనాథ్ రెడ్డి, రాజంపేట నియోజకవర్గ వైసీపీ యువ నాయకుడు మదన్ రెడ్డి, జడ్పీటీసీ శివరాం,లివిన్ డయాగ్నస్టిక్ ఎండీ వివేక్ రెడ్డి, తాటిగుట్ల శ్రీధర్ రెడ్డి, వీఆర్ స్కూల్ అధినేత వెంకట్రామిరెడ్డి, అర్చన మదన్ మోహన్ రెడ్డి,ఎస్డీకేఆర్ కళాశాల ప్రిన్సిపాల్ ధర్మారెడ్డి,కుళాయి రెడ్డి, మధు రెడ్డి, బాబు రెడ్డి, పద్మనాభ రెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయంలో జగనాసురు దహనం

విశాలాంధ్ర-పీలేరు: తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఆదేశాల ప్రకారం పీలేరు నియోజకవర్గ కన్వీనర్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆదేశాల ప్రకారం పీలేరు మండల పార్టీ కార్యాలయం నందు జగనాసురు వద కార్యక్రమాన్ని పీలేరు మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి రాజంపేట పార్టీ అధికార ప్రతినిధి కోటపల్లి బాబు రెడ్డి,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి మరియు పురం రామ్మూర్తి, పోలిశెట్టి సురేంద్ర సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాటలాడుతు త్వరలో వైసీపీ పార్టీ పతనం ఖాయమని అన్నారు.రాష్ట్ర మైనారిటీ నాయకుడు షౌకత్ అలీ,అత్తార్ చాంద్ బాషా, రహంతుల్లా, స్పోర్ట్స్ మల్లీ, మిట్టమీద శివ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మానవతా మూర్తి ఎంపీ మిధున్ రెడ్డి: ఎమ్మెల్యే చింతల

విశాలాంధ్ర-పీలేరు: రాజంపేట పార్లమెంటు సభ్యులు ఎంపీ మిధున్ రెడ్డి మానవతా మూర్తి అని పీలేరు శాసనసభ్యులు రామచంద్రారెడ్డి అన్నారు.మంగళవారం స్థానిక డిగ్రీ కళాశాల యందు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఆలయాలు, మసీదులు, పేద ప్రజల వ్యక్తిగత అవసర నిమిత్తం ఎంపీ మిధున్ రెడ్డి సుమారు పది లక్షల రూపాయలు అందించడం జరిగిందని ఆయన తెలిపారు, ఎంపీ మిధున్ రెడ్డి ఎవరు సహాయమడిగిన తన సొంత నిధులతో గతంలో కూడా కలికిరి,,వాల్మీకిపురం మండలాలలో ఆలయాలు, మసీదులకు, వ్యక్తిగత వైద్య సదుపాయం కొరకు నిధులు అందించడం జరిగిందని మంచి మనసు గల వ్యక్తి పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి అని ఆయన అన్నారు.ఎంపీ అందించిన ఆర్థిక సహాయాన్ని పంపిణీ చేశారు.

రైతు ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర-మదనపల్లి : కుటుంబ సమస్యలతో ఓ రైతు విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ సంఘటన మంగళవారం కురబల కోట మండలంలో జరిగింది. ఇందుకు సంబంధించి ముదివేడు పోలీసులు బాధితుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మండలం లోని ఎర్రబల్లి పంచాయితీ పలక వారి పల్లిలో కాపురం ఉంటున్న బలక ఉమాశంకర్ రెడ్డి 46, ఇంట్లో ఆర్థిక ఇబ్బందులు సమస్యల కారణంగా తీవ్ర మనస్తాపం చెంది జీవితంపై విరక్తితో పురుగుమందు తాగి ఆత్మహత్యాయ త్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబీకులు బాధితులని చికిత్స నిమిత్తం హుటాహుటిన మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు అతనికి మెరుగైన వైద్యం అందించి పరిస్థితి మరింత విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం వెంటనే తిరుపతి రుయా ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. ఘటనపై ముదివేడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ముబీన్ తాజ్ తెలిపారు.

బిల్డింగ్ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: విజయదశమి పండుగను పురస్కరించుకొని మండల కేంద్రంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం పక్కన మంగళవారం నూతన బిల్డింగ్ నిర్మాణానికి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కొరముట్ల రాజశేఖర్, ఉపసర్పంచ్ తోట శివసాయి, వైసిపి నాయకులు తొండం రాజేంద్ర, దామర్ల సిద్దయ్య, అమర్నాథరెడ్డి, నాగభూషణం, దామర్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును అరెస్టు చేయడం అన్యాయం

విశాలాంధ్ర- రామాపురం: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని అరెస్టు చేయడం అన్యాయమని రామాపురం మండలం క్లస్టర్ ఇంచార్జ్ రామకృష్ణ గౌడ్ పేర్కొన్నారు. మండలంలోని ఏకిలపల్లి. రాచపల్లి. సరస్వతి పల్లి. గువ్వలచెరువు. నీలకంతరావుపేట .హసనాపురం. గ్రామాలలో సోమవారం రాత్రి 7 గంటలకు సైకో పోవాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించాలని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి ఆదేశానుసారము సైకో పోవాలి లోకేష్ బాబు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ గిరిజన యానాది సేవా సంఘం నూతన రాష్ట్ర కమిటీ ఏర్పాటు.

విశాలాంధ్ర-పీలేరు: శ్రీ వెన్నెల కంటి రాఘవయ్య గిరిజన యానాది ఆశయ సాధన సమితి అనుబంధ సంస్థ ఆంధ్రప్రదేశ్ గిరిజన యానాది సేవా సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ ఈగ శ్రీనివాసరావు పర్యవేక్షణలో సోమవారం అన్నమయ్య జిల్లా, పీలేరు నియోజకవర్గ, కె.వి పల్లి మండలం, కంబిరెడ్డి గారి పల్లి ఎస్టీ కాలనీలో గిరిజన యానాదుల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన యానాది సేవా సంఘం 30 మంది సభ్యులతో నూతన రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులుగా పులి శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షులు మరియు మీడియా సమన్వయకర్తగా జానం గంగిరెడ్డి, సలహాదారులుగా తుపాకుల హరిప్రసాద్, చౌటురి కృష్ణమూర్తి, కార్యనిర్వాహక అధ్యక్షులుగా గడ్డం శ్రీనివాసులు, కన్వీనర్ గా మద్దాలి ఇశ్రాయేలు, యూత్ అధ్యక్షులుగా చుక్కలపాటి ఆదినారాయణ, ముఖ్య కార్యదర్శిగా ఏలూరి శ్రీనివాసులు, కోశాధికారిగా టేకుమంద రెడ్డప్ప, ఉపాధ్యక్షులుగా కంబాల ఈశ్వరయ్య, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా చేవూరి పద్మ, మహిళా కార్య నిర్వాహక అధ్యక్షురాలుగా బాదురి సావిత్రమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కమిటీ రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీనివాసులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గిరిజన యానాది సేవా సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ ఈగ శ్రీనివాసరావు ఆశయ సాధన కోసం కృషి చేస్తూ, గిరిజన యానాదులను ఏక త్రాటిపై తెస్తూ గిరిజన యానాదుల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు.త్వరలో గ్రామస్థాయి నుండి సంఘం బలోపేతం చేసి జిల్లా కమిటీలు కూడా వేయడం జరుగుతుందని అన్నారు. పై కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి గిరిజన యానాది నాయకులు పాల్గొన్నారు.

బుద్ధునికొండలో అశోక విజదశమి

విశాలాంధ్ర- మదనపల్లి: మదనపల్లి రూరల్ మండలం, అంకిశెట్టిపల్లి వద్దనున్న బుద్ధునికొండపై మంగళవారం అశోక విజయదశమి పర్వదినాన్ని "ధమ్మ విజయ" మహెూత్సవం పేరుతో ఘనంగా నిర్వహించారు. బుద్ధ అంబేద్కర్ సమాజ్ ట్రస్ట్ సభ్యులు, బౌద్ధాభిమానులు పెద్దసంఖ్యలో బుద్ధునికొండకు చేరుకున్నారు. అక్కడున్న బోధి వృక్షమును, తథాగతుడు భగవాన్ బుద్ధుని విగ్రహాన్ని వివిధ రకాల పుష్పములతో అలంకరించారు. దూపదీపాలతో అభిషేకించారు. అనంతరం భగవాన్ బుద్ధుని ప్రతిమలను పూలతో అలంకరించిన కలసములను తలపై ఎత్తుకొని, త్రిశరణాలను పటిస్తూ బోధి వృక్షం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అక్కడి నుండి భగవాన్ బుద్ధుని విగ్రహ స్తూపం వద్దకు చేరుకొని ప్రదక్షిణలు చేసి, తథాగతుడి ముందు మోకరిల్లారు. త్రిశరణములు, పంచశీలాలు పటించి బుద్ధ వందనం చేశారు. ఈ సందర్భంగా బుద్ధ అంబేద్కర్ సమాజ్ ఫౌండర్ ట్రస్టీ ఉపాసక పీటీయం శివప్రసాద్ మాట్లాడు తూ ఎన్నో యుద్దాలను జయించి, అఖండ భారతన్ని పరిపాలించిన గొప్ప చక్రవర్తి అశోకుడు అని చెప్పారు. కళింగ యుద్ధంలో విజయం సాధించి ఏడాది పూర్తి అయిన సందర్భంగా, పదిరోజుల పాటు ఘనంగా ఉత్సవాలు నిర్వస్తున్నట్లు సామ్రాట్ అశోకుడు ప్రకటించడం జరిగిందని, దీంతో అఖండ భారతదేశమంతటా ప్రజలు ఈ పదిరోజుల పండుగను ఘనంగా జరుపుకున్నారని చెప్పారు. ఈ పదిరోజులూ రోజుకొకటి చొప్పున పదిరకాల ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అశోకుడు ప్రకటించారని చెప్పారు. అత్యంత వైభవోపేతంగా జరిగిన ఈ వేడుకల్లో బుద్ధ అంబేద్కర్ సమాజ్ ట్రస్ట్ సభ్యులు బురుజు లక్ష్మీనారాయణ, వి.మునివెంకటప్ప, చాట్ల బయన్న, నీరుగట్టి రమణ, ముత్యాల మోహన్, మలారి గిరిబాబు, బండకోట రవి, చెంబకూరి గణేష్, సొన్నికంటి రెడ్డెప్ప, రాయల్ సూర్య, గిన్నెల మనోహర్ రెడ్డి, గంగులప్ప, రవిశంకర్, జి.వి. రమణ, క్రాంతి, రెడ్డిప్రసాద్, ప్రదీప్ తదితరులతోపాటు బౌద్ధభిమానులు ఏ.వి. రమణ, గంగరాజు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం అన్నదానం చేశారు.